# సిపిఐ ఎమ్ ఎల్ రామచంద్రన్ పార్టీ జిల్లా కార్యదర్శిగా బత్తుల బాబురావు

**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 30 ( మీ వార్త ప్రతినిధి ):** సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కమిటీ సమావేశం ఆదివారం పట్టణం లోని ఎంబి సోషల్ క్లబ్ లో నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి జయరాం రాజమండ్రి రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె సురేష్ హాజరయ్యారు రాష్ట్ర కార్యదర్శి జయరాం మాట్లాడుతూ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బాబురావుకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం మాట్లాడుతూ బాబురావు పై పార్టీ ఎంతో నమ్మకంతో పెద్ద బాధ్యతను అప్పగించడం జరిగిందని అలాగే మిగతా జిల్లా కమిటీ సభ్యులందరినీ సమన్వయంతో ముందుకు నడిపిస్తూ ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ ఖండించాలని పిలుపునిచ్చారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు అనేకమైన హామీలు ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నీ తుంగలో తొక్కారని ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని దుస్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు కార్మికుల శ్రమను కూడా దోచుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని కార్మికులంతా ముక్తకంఠంతో కార్మికుల శ్రమకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు కోడ్లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు అలాగే విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేక దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు తమ భవిష్యత్తు కొరకు ఎంతో ఆశతో ఎదురుచూసే ఏ పరీక్ష నిర్వహించిన పేపర్ లీకేజీలే జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితులు దేశంలో రాష్ట్రాలలో నెలకొన్నయని అందుకు ఉదాహరణ పెట్రోల్ ధరలు నిత్యవసర ధరలు రైతులు పండించిన అన్ని పంటలకు సరైన గిట్టుబాటు ధర మద్దతు ధర లేక రైతులు అల్లాడిపోతున్నారని రైతు శ్రమ లేనిదే వ్యవస్థలే లేవని కానీ అలాంటి రైతుకే న్యాయం చేయలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వాలు ఉన్నాయని విమర్శించారు ఈ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరించే విధంగా



ప్రజల కనీస అవసరాలు నిరుద్యోగం లాంటి సమస్యలను తీర్చాలని రాజకీయ నాయకులు ప్రభుత్వాలు పనిచేయాలని అన్నారు
జిల్లా కమిటీ సభ్యులందరూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ప్రజల హక్కుల కోసం కృషి చేయాలని జిల్లా కమిటీ తన శక్తిని మించి పనిచేస్తుందని చేయవలసిన బాధ్యత జిల్లా కమిటీపై ఉందని గుర్తు చేశారు
ఉమ్మడి జిల్లా నూతన కమిటీ ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డివిజన కమిటీ సభ్యులు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు

# పెట్టుబడులు పెట్టడానికి సానుకూల దృక్పథం తో ముందుకు రండి

## చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

**చింతలపూడి, ఆగస్టు 30 ( మీ వార్త ప్రతినిధి ):** రోజురోజుకు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న చింతలపూడి నియోజకవర్గం లో ఈ ప్రాంత పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శనివారం ఆయన అర్ ఎస్ ఎమ్ ఐ ఎస్ గ్రూప్ ఆఫ్ లేబరేటరీస్ మానేజింగ్ డైరెక్టర్ జి.వి.రెడ్డి మరియు రోహిత్ రెడ్డి, సహారా ఈక్విటీ కపుల్ టాక్స్ యూఎస్ బేస్డ్ ప్రతినిధి శ్రీహరి రెడ్డి బృందంతో భేటీ అయ్యారు. చింతలపూడి ప్రాంతానికి చెందిన పారిశ్రామికవేత్తలు పరిసర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఇది సరైన సమయం అని, పరిశ్రమ స్థాపించడం ద్వారా ఉత్పాదనతో పాటు ఉపాధి కల్పన కూడా సాధ్యమవుతుందని యువ పారిశ్రామికవేత్తలు విశాల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. చింతలపూడి ప్రాంతానికి గ్రీన్ఫీల్డ్ హైవేతో పాటు మరికొన్ని హైవేలు కూడా త్వరలో వచ్చే



అవకాశాలు ఉన్నాయని రానున్న కాలంలో అన్ని రంగాలకు కేంద్ర బంధువుగా పరిణమించే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు.

# సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలించిన -- ఎమ్మెల్యే దేవ వరప్రసాద్.

అంతర్వేది కర గ్రామపంచాయతీలో 132/33 కె.వి.
**సఖినేటిపల్లి ఆగస్టు 30 (మీ వార్తా విలేఖరి రవి).** కర గ్రామపంచాయతీ పరిధిలో 132/33 కె.వి. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించి రాజోలు ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ గారు ఆదివారం సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. సబ్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఇక్కడ సబ్‌స్టేషన్ ఏర్పాటు అయితే పరిసర ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రానున్న 25 నుంచి 30 సంవత్సరాల వరకు విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.సబ్‌స్టేషన్‌కు అవసరమైన రహదారిని కూడా తగిన విధంగా వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు.
సబ్‌స్టేషన్ ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని చెప్పారు.
సాంకేతికంగా కూడా సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఈ ప్రాంతం అనుకూలమైన ప్రదేశమని అధికారులు



వెల్లడించారని తెలిపారు.అదేవిధంగా అంతర్వేది కర గ్రామంలో ప్రధాన సమస్యలైన ముంపు, మంచినీరు, రహదారులు తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీ దేవ వరప్రసాద్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, కార్యకర్తలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు



# మామిడిగొందు వద్ద గేదె ఆవు దూడపై దాడి చేసిన పెద్ద పులి

## హెడ్ రెగ్యులేటర్ సమీపంలో ఘటన.. పరిసర ప్రాంతాల్లోనే పులి సంచారం

**పోలవరం మీ వార్త ఆగస్టు 30** ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం మరోసారి స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మామిడిగొంది ప్రాంతంలో హెడ్ రెగ్యులేటర్ సమీపంలో గేదె దూడపై పెద్దపులి దాడి చేసి చంపినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. దీంతో పరిసర గ్రామాల ప్రజలు, పశువుల కాపరుల్లో ఆందోళన నెలకొంది.Œఅటవీశాఖ అధికారుల వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో పెద్దపులి మామిడిగొంది సమీప ప్రాంతంలో సంచరిస్తూ గేదె దూడపై దాడి చేసినట్లు తెలుస్తోంది. దాడిలో గేదె దూడ మృతి చెందింది. ఈ ఘటనను సోమవారం ఉదయం స్థానికులు గుర్తించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గేదె దూడపై ఉన్న గాయాలను, పరిసర ప్రాంతాల్లోని ఆనవాళ్లను పరిశీలించి పెద్దపులి దాడి చేసినట్లు నిర్ధారించినట్లు అధికారులు వెల్లడించారు. అదే పరిసరాల్లో పులి సంచారం
గేదె దూడపై దాడి చేసిన అనంతరం పెద్దపులి అదే పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. పులి కదలికలను గుర్తించేందుకు అధికారులు అప్రమత్తమయ్యారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో నిఘా పెంచడంతో పాటు దాని కదలికలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.
పోలవరం ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో గతంలోనూ పెద్దపులి సంచారం కనిపించడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా గేదె దూడపై దాడి చేసి చంపిన ఘటనతో ప్రజలు మరింత అప్రమత్తమయ్యారు.
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
పులి సంచారం ఉన్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు








వెళ్లవద్దని, పశువులను అడవి ప్రాంతాల వైపు తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు, ఇతర ఆనవాళ్లు గుర్తించినా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పులిని ఎవరూ వెంబడించవద్దని, దాని కదలికలను అడ్డుకునే ప్రయత్నం చేయవద్దని అధికారులు హెచ్చరించారు. మామిడిగొందు వద్ద జరిగిన తాజా ఘటనతో పోలవరం ఎగువ ప్రాంతాల్లో మరోసారి పెద్దపులి సంచారం చర్చనీయాంశంగా మారింది. పులి కదలికలపై అటవీశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిసర ప్రాంతాల్లో నిఘా కొనసాగిస్తున్నారు.

# వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా కారుమంచి కామేశ్వరరావు



**గూడూరు,ఆగస్టు 30 (మీ వార్త ప్రతినిధి)** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా కారుమంచి కామేశ్వరరావు నియమితులయ్యారు.ఈ సందర్భంగా కొత్త తుమ్మలపాలెం ,గూడూరు నగరం మాలపిల్లి, కలపటం గ్రామాలకు చెందిన ,కంకాటావ రమేష్ నాయుడు కాలనీ,పోలవరం , గుర్జేపల్లి , ,గూడూరు పటాన్ పేట కు చెందిన వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. మాజీ సిఎం వైసీపీ అధినేత వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి తో పాటు పెడన ఇంచార్జ్ ఉప్పాల రాము జిల్లా అధ్యక్షులు పేర్ని నాని లకు కి కారుమంచి కామేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు .

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ 5 లక్షల ప్రమాద భీమా



**అంబాజీపేట, ఆగస్టు 29 ( మీ వార్త విలేఖరి )** మండల పరిధిలోని మాచవరం గ్రామం మెట్లకాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అడబాల సాయి గురుదత్త ఇటీవల ప్రమాదంలో మృతిచెందారు.మృతుని కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు టిడిపి పార్టీ ప్రమాద భీమా పరిహారం మంజూరైంది. ?ఈ భీమా క్లెయిమ్ మొత్తాన్ని నామిని అయిన అడబాల బాల ఖాతాలో జమ చేసినట్లు సంబంధిత పత్రాలను ఆదివారం టీడీపీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ టీడీపీ కో కో-కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ,శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు , గణపతి రాఘవులు, సీనియర్ నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు, జనసేన నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడాల ఫణి కార్యదర్శి రవణం రాము, జనసేన పార్టీ అధ్యక్షుడు దొమ్మేటి సాయి కృష్ణ కొర్లపాటి వెంకటేశ్వరరావు ,(ఢిల్లీ) గ్రామ కమిటీ అధ్యక్షులు దొమ్మేటి శ్యామ్ తెలుగు యువత అధ్యక్షులు జోగి కృష్ణ చైతన్య, మహిపాల తాతాజీ, బూత్ కన్వీనర్ పులిదిండి శేఖర్, అడబాల సుబ్బరాజు, కొప్పినీడి ఈశ్వరరావు, యలమంచిలి బుచ్చిబాబు, యాగన రాము, దొమ్మేటి బాబు ప్రసాదు ,ఎమ్ వి రమణ ,మానుపాటి గోవిశీదు ,కొప్పునీడి సాయి సూర్య, యర్రంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తగా పనిచేసిన సాయి గురుదత్త అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటని బాధితుని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

# కూసుమంచిలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ మీ వార్త ప్రతినిధి.** 30.8.2026 కూసుమంచి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీ మీసాల వెంకటేశ్వర్లు -- శ్రీమతి మీసాల రాధ దంపతుల కుమారుడు క్రాంతి కుమార్, పూజితల వివాహ వేడుకకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ గారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెడన నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీ ఉప్పాల. రమేష్ ని కలిసిన నేతలు



**పెడన ఆగస్టు 30(మీ వార్త ప్రతినిధి)** వైస్సార్సీపీ పెడన నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఉప్పాల. రమేష్ గారిని ప్రేమ పూర్వకంగా కలసి వారికి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ సంగా. మధుసూదనరావు మరియు చంద్రశేఖర్ . సదరు కార్యక్రమంలో వీరితో పాటుగా జడ్పీటీసీ శ్రీ వేముల. సురేష్ రంగబాబు , వైస్సార్సీపీ నాయకులు మురాల. వెంకటప్పయ్య , అచ్యుతరావు మరియు మాళవియ్య పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచారం..

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు విజ్ఞప్తి..
పోలవరం ఎస్సై పి అప్పారావు

**పోలవరం మీ వార్త ఆగస్టు 30** పోలవరం మండలం పాత తోటగొంది గ్రామం మరియు పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలవరం పోలీసులు సూచించారు. పాత తోటగొంది మరియు పరిసర గ్రామాల ప్రజలు ఎవరూ ఒంటరిగా అడవి, పొలాలు, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు లేదా నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లవద్దని పోలీసులు సూచించారు. అత్యవసరమైతే తప్పనిసరిగా గుంపులుగా మాత్రమే వెళ్లాలని కోరారు. గ్రామస్తులు తమ పశువులు, గొర్రెలు, మేకలు తదితర మూగజీవులను సాయంత్రం సమయానికి ఇంటికి లేదా సురక్షితమైన ప్రదేశాలకు తీసుకువచ్చి జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. పశువులను రాత్రి సమయంలో బయట లేదా అడవి, ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో వదిలివేయరాదని తెలిపారు. అవసరం లేకుండా పొలాలు, అడవి ప్రాంతాలు, ప్రాజెక్టు పరిసరాల్లో సంచరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా పెద్దపులి లేదా ఇతర క్రూరమృగం కనిపించినట్లు గుర్తించినట్లయితే దానికి దగ్గరగా వెళ్లవద్దని, ఫోటోలు లేదా వీడియోలు తీయడానికి ప్రయత్నించవద్దని వెంటనే సురక్షితమైన ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు. ఎవరైనా పెద్దపులిని చూసిన, పెద్దపులి సంచారానికి సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసినట్లయితే, పాదముద్రలు లేదా ఇతర ఆనవాళ్లు కనిపించినట్లయితే, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా వెంటనే పోలవరం పోలీస్ ఎస్ఐ 9440796664, సర్కిల్ ఇన్స్పెక్టర్ 9440796663 నెంబర్ లకు సమాచారం అందించవలని కోరారు.

ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు, నిర్ధారణ కాని సమాచారం లేదా పాత వీడియోలను నమ్మి భయాందోళనలకు గురికావద్దని పోలవరం పోలీసులు తెలిపారు. అధికారికంగా అందించే సూచనలు మరియు హెచ్చరికలను మాత్రమే



పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే అత్యంత ముఖ్యమని, పెద్దపులి సంచారంపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పోలవరం పోలీసులు తెలిపారు. గ్రామస్తులందరూ పోలీసు మరియు అటవీశాఖ అధికారుల సూచనలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండి సహకరించాలని కోరారు.

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఎస్ రాయవరం ఉచిత మెగా వైద్య శిబిరం,,

**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి ఆగస్టు 30** : సెప్టెంబరు 2 న డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం అనకాపల్లి జిల్లా, ఎస్ రాయవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వీసం సాయి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 269 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా ఉచితంగా దంత, కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నుంచి 11 మందిని కంటి ఆపరేషన్ కోసం పాయకరావుపేట హైమా నేత్రాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో సాగర దుర్గ మరియు సింహాద్రి హాస్పిటల్స్ ఎండి కృష్ణ, శ్రీ లక్ష్మీ సాయి దంత వైద్యశాల డెంటల్ సర్జన్ నరేష్ కుమార్, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ సుస్మా, డాక్టర్ కవిత, జనరల్ సర్జరీ, కంటి వైద్య నిపుణులు, వైద్య సిబ్బంది, జనసేన పార్టీ నాయకులు లింగంపల్లి జ్యోతి కుమార్, తేటకాలి అరవింద్, మాలెం రాజు, జాగు భాను, వీసం స్వామి, పల్లెల లక్ష్మణరావు, దుబాసి మురళి, వీర్ల నాని తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ కనకదుర్గమ్మ పరమేశ్వరి అమ్మవారి జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**లింగపాలెం, ఆగస్టు 30( మీ వార్త విలేఖరి )** మండల పరిధిలోని అయ్యప్పరాజుగూడెం గ్రామంలోని శ్రీ కనకదుర్గ పరమేశ్వరి అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ఠ మహోత్సవంలో ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంభం విజయరాజు ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మామిళ్లపల్లి జయప్రకాష్, (జేపీ ), మండల పార్టీ అధ్యక్షులు అన్నపునేని శాంతారావు ఆహ్వానం మేరకు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతే ప్రజా ఆరోగ్యం : కొండేపాటి విశ్వనాథం

**పెంటపాడు, ఆగస్టు 9 (మీ వార్త ప్రతినిధి)** ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బిజెపి సీనియర్ నాయకులు,న్యాయవాది కొండేపాటి విశ్వనాథం అన్నారు. ఆదివారం పెంటపాడు ఊర చెరువు గట్టుపై బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి నాగ సత్యనారాయణ (శేషు), ఓబీసీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి జామి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా చెరువుగట్టుపై పేరుకుపోయిన పిచ్చ మొక్కలను,ముళ్ళ పొదలను తొలగించారు. కొండేపాటి విశ్వనాథం మాట్లాడుతూ దేశ ప్రజలంతా సుఖంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మోడీ ఆశయాలను కొనసాగిస్తున్న జామి ప్రవీణ్, కొత్తపల్లి శేషు కృషి అభినందనీయం అన్నారు. మనస్సులు, ఆరోగ్యం, సమాజం స్వచ్ఛంగా ఉన్నప్పుడే స్వచ్ఛ భారత్ కల సాకారమవుతుందన్నారు. జనసేన నాయకులు తాడేపల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. చెత్తా, చెదారం ను రోడ్లు, మురుగు కాలువలలో వేయరాదన్నారు. చెత్తా, చెదరం పేరుకుపోవడంతో దోమలు ప్రబలి ప్రజా ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లోందన్నారు.



ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు బీజేపీ నాయకులు పిన్నింటి వెంకటేశ్వరరావు, కీలడ చంద్రక, మేడపాటి రామకృష్ణారెడ్డి, పిన్నింటి రామకృష్ణ, కలవపల్రు వెంకటేశ్వరరావు, కళ్లంపూడి రామారావు, కొప్పారి కృష్ణారెడ్డి, కోళ్ల రామకృష్ణ, మట్టా అప్పారావు, పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత,,




**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,**ఆగస్టు 30 : పోలవరం ఎడమ కాలువ జలహారతి కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సెప్టెంబర్ 2 న పాయకరావుపేటకు రానున్నారు. సిఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల చేయనున్న ప్రాంతాన్ని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం జలహారతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పిఎల్ పురం వద్ద ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంతాలను హోం మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, రైతులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పర్యటనలో అనకాపల్లి జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ఏర్పాట్లపై మంత్రికి వివరించారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి సిఎం పర్యటనను విజయవంతం చేయాలని హోం మంత్రి అనిత సూచించారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే చారిత్రాత్మక ఘట్టమని హోం మంత్రి అనిత పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరబోతోందన్నారు. ఎడమ కాలువ ద్వారా నీరు అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలోని రైతులకు సాగునీటి పరంగా ఎంతో మేలు జరుగుతుందని హోం మంత్రి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు పోటెత్తిన భక్తులు

**గుడివాడ ఆగస్టు 30 (మీ వార్త విలేకరి)** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానమునకు ఈ రోజు ఆదివారము ఆగుట వలన అధిక సంఖ్యలో షుమారు 15,000 మందికి పైగా భక్తులు శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొనినారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, ఉచిత ప్రసాద వితరణ జరిగినది. దేవస్థానము పరిసరములను శుభ్రము చేయించి, బ్లీచింగ్ చల్లించటమయినది. శ్రీ అమ్మవారికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాలపొశీగళ్లు సమర్పించినారు. దేవస్థానం ఛైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన్ రావు, ఈవో ఆకుల కొండలరావు తమ సిబ్బందితో సహా శ్రీ అమ్మవారి దేవస్థానములో ఏర్పాట్లను పర్యవేక్షించినారు దేవస్థానము పరిసరములలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుడ్లవల్లేరు ఎస్సై, సత్యనారాయణ తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమం లో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ కళ్లేపల్లి సుగుణ శేఖర్ గారు, శ్రీ వడ్లమూడి రవీంద్ర బాబు గారు పాల్గొన్నారు...మరియు శ్రీ అమ్మవారి దేవస్థానం నందు శ్రావణమాస సందర్భంగా ది.04.09.2026 శుక్రవారం నాడు సాముహికవరలక్ష్మి వ్రతములు నిర్వహించబడును సదరు వ్రతములలో పాల్గొను మహిళలు ది.02.09.2026 సాయంత్రం 5.00 లోపు దేవస్థాన కౌంటర్ నందు రూ.516/- చెల్లించిన వారికీ వ్రతమునకు కావలసిన సామగ్రిని ,శ్రీ అమ్మవారి చిత్రపటము ,శ్రీ అమ్మవారిరూపు ,దేవస్థానము వారు అందజేయుదురు . అని దేవస్థాన ఛైర్మన్ శ్రీ ఈడే వెంకట విష్ణు మోహన రావు , దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ఒక ప్రకటనలో తెలియజేసినారని తమ దినపత్రిక నందు వార్తగా ప్రచురించవలసినదిగా తెలియజేయడమైనది.




## పదవీ విరమణ పొందిన సన్యాసి రావు కు ఘన సన్మానం

ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు
చట్టూ మోహన్



**అరకు వేలి ఆగష్టు 30** మీ వార్తా న్యూస్ ప్రతినిధి,,,పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకువేలి మండలం, చినలబుడు గ్రామానికి చెందిన కొర్ర సన్యాసిరావు దంపతులకు ఆదివారం ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖకు సన్యాసిరావు అందించిన సేవలను కొనియాడుతూ, పదవీ విరమణ సందర్భంగా ఆయన దంపతులను సత్కరించి, భవిష్యత్తులో సన్యాసి రావు కుటుంబ సభ్యులతో జీవితాంతం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. జీవితంలో కొత్త దశను సంతోషం గా గడపాలని , సమాజానికి తన అనుభవాలను పంచుకుంటూ ఆదర్శం గా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్ పి భాక గౌరీశ్వర రావు, వైసిపి పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి మొశ్య రంజిత్ కుమార్ ,శెట్టి బాలు పాల్గొన్నారు.

